ఉత్తరాల ఉద్యమాన్ని కొనసాగిస్తాం

ఘట్‌కేసర్ పోస్టాఫీసు వద్ద ఉత్తరాలను పోస్టు చేస్తున్న పూర్వ విద్యార్థి సభాపతి

ఘట్‌కేసర్, ఫిబ్రవరి 3: పేద విద్యార్థులకు ఉత్తమ విద్యాబోధన అందించాలనే ఉద్దేశ్యంతో బన్సీలాల్ వ్యాస్‌జీ స్థాపించిన గురుకుల్ పాఠశాలకు పూర్వవైభవం వచ్చేలా అభివృద్ధి చేసే వరకు రాష్ట్ర ప్రభుత్వంపై ఉద్యమాన్ని కొనసాగిస్తామని గురుకుల్ పాఠశాల పూర్వ విద్యార్థి సభాపతి అన్నారు. ఘట్‌కేసర్ పట్టణంలోని పోస్టాపీసు వద్ద సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ఉత్తరాలను స్పీడ్ పోస్టు చేశారు. కార్యక్రమంలో కొత్తకొండ వెంకటేశ్, ప్రేమ్‌కుమార్, పాండురంగం, లక్ష్మణ్, రహమాన్, సత్యనారాయం పాల్గొన్నారు.

ఆలయాలు, ప్రార్థన మందిరాల వద్ద పోలీస్ నిఘా

చర్లపల్లి, ఫిబ్రవరి 3: కుషాయిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఆలయాలు, ప్రార్థన మందిరాల వద్ద ప్రత్యేక పోలీస్ నిఘాను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని కుషాయిగూడ ఇన్‌స్పెక్టర్ భాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు. కుషాయిగూడ ముత్యాలమ్మ ఆలయంలో సీసీఎస్ ప్రతినిధులు, ఆలయ కమిటీ ప్రతినిధులతో కలిసి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఆలయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకురావాలని ఆయన కోరారు. పెట్రోలింగ్‌ను ముమ్మరం చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు, సీసీఎస్ ప్రతినిధులు పద్మారెడ్డి, రవిగుప్తా, శ్రీకాంత్‌రెడ్డి, ఆంజనేయులు, రామిరెడ్డి, జనార్దన్, ఈశ్వరయ్య, లక్ష్మణ్, రాకేశ్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత

- మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి

ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డికి అమ్మవారి జ్ఞాపికను అందజేస్తున్న ఆలయ కమిటీ ప్రతినిధులు

ఆర్కేపురం, ఫిబ్రవరి 3 : ఆధ్మాతికతతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి అన్నారు. ఆర్కేపురం డివిజన్ టెలిఫోన్ కాలనీలోని శ్రీ జ్ఞాన సరస్వతీ దేవాలయం స్థాపించి పుష్కరకాలం అయిన సందర్భంగా దేవాలయ కమిటీ, కాలనీ అసోసియేషన్ కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో పుష్కర కుంభాభిషేక మహోత్సవం నిర్వహించారు. ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. వేద పండితులు ఆశీర్వచనం చేసి అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రాలు, ప్రసాదం అందజేశారు. అంతకుముందు ఆలయ కమిటీ ప్రతినిధులు ఆమెకు ఘనస్వాగతం పలికారు. కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఆయాచితం శ్రీధర్, బీఆర్ఎస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్‌శర్మ, డివిజన్ అధ్యక్షులు పెండ్యాల నగేశ్, నాయకులు న్యాలకొండ శ్రీనివాస్‌రెడ్డి, కొండ్ర శ్రీనివాస్, కంచర్ల శేఖర్, ఎంఏ సాజీద్, శ్యామ్‌గుప్తా, నవీన్, మహిళా అధ్యక్షురాలు లిక్క ఊర్మిళారెడ్డి, స్వప్న, అనూరాధ, ఆలయ చైర్మన్ వరప్రసాద్, సెక్రటరీ ప్రభాకర్‌రెడ్డి, కోశాధికారి రాములు, కాలనీ అసోసియేషన్ సభ్యులు సంజీవరెడ్డి, అరవింద్ కుమార్, లక్ష్మయ్య, రమణ, వాసవి, కరుణ, సృజన తదితరులు పాల్గొన్నారు.

కవన కుసుమాలు పుస్తకావిష్కరణ

రవీంద్రభారతి, ఫిబ్రవరి 3 : భవానీ సాహిత్య వేదిక కరీంనగర్ ఆధ్వర్యంలో వైరాగ్యం ప్రభాకర్ అధ్యక్షతన డాక్టర్ అన్న మరాజు సుమాల్య రచించిన 'కవన కుసుమాలు' పుస్తకావిష్కరణ ఘనంగా నిర్వహించారు. వైరాగ్యం ప్రభాకర్ సభాధ్యక్షత వహించిన ఈ కార్యక్రమానికి వక్తలుగా పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం సాహిత్య పురస్కార అవార్డు గ్రహీత డా. కాంచనపల్లి గోవర్ధన్‌రాజు విచ్చేసి జ్యోతి ప్రజ్వలనం చేసి కవన కుసుమాలు పుస్తకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా గోవర్ధన్‌రాజు మాట్లాడుతూ.. కుటుంబ వ్యవస్థ విలువలు, మానవ సంబంధాల మాధురాలను స్మరిస్తూ కవితా కుసుమాలతో కూర్చిన కవితా సంపుటి కవన కుసుమాలని అన్నారు. కార్యక్రమంలో కవి గంప ఉమాపతి, పద్మభూషి రాధశ్రీ, నర సింహారావు తదితరులు పాల్గొన్నారు.

రైతు బజార్లలో రైతులకు అధిక ప్రాధాన్యం

కొత్తపేటలోని రైతు బజార్‌లో రైతులను సమస్యలు అడిగి తెలుసుకుంటున్న మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్‌రెడ్డి

ఆర్కేపురం, ఫిబ్రవరి 3 : రైతు బజార్లలో అధిక ప్రాధాన్యం కల్పించి రైతులకు వినియోగదారులకు నష్టం కలగనివ్వమని గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్‌రెడ్డి వెల్లడించారు. సోమవారం కొత్తపేటలోని రైతు బజార్‌ను ఆయన పాలకవర్గంతో కలిసి సందర్శించి రైతులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. రైతు బజార్లలో దళారీ వ్యవస్థకు ప్రమేయం లేదని, స్టాల్స్ ఉన్న రైతులు తాము పండించిన పంటను నేరుగా రైతు బజార్లలో వినియోగదారులకు అధికారులు సూచించిన ధరలకు అమ్మాలని సూచించారు. కాగా రైతు బజార్ ఎదుట సాయంత్రం కొంతమంది దళారులు కూరగాయలు అమ్ముతున్న విషయం తమ దృష్టికి వచ్చిందని, దళారీ వ్యవస్థను పూర్తిగా నిర్మూలిస్తామన్నారు. రైతు బజార్లలో సమస్యలు లేకుండా చూసే బాధ్యత అధికారులదేనని తెలిపారు. ధరల పట్టిక ప్రకారం అయ్యాలని లేనియెడల చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భాస్కరాచారి, సభ్యులు బండి మధుసూదన్‌రావు, పన్యాల జైపాల్‌రెడ్డి, గణేశ్‌నాయక్, చెన్‌రెడ్డి రఘుపతిరెడ్డి, దోమల పల్లి అంజయ్య, మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి శ్రీనివాస్, రైతు బజార్ ఎస్టేట్ అధికారి ప్రవంతి పాల్గొన్నారు.

ఈ నెల 23న సామూహిక ఉపనయనాలు

వనస్థలిపురం, ఫిబ్రవరి 3 : బ్రాహ్మణ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 23న బ్రాహ్మణ వటువులకు సామూహిక ఉపనయనాలు నిర్వహిస్తున్నట్లు వనస్థలిపురం బ్రాహ్మణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు పోచంపల్లి శ్రీధర్‌రావు, నందిరాజు లక్ష్మీనారాయణ తెలిపారు. వనస్థలిపురం గురుద్వారా సమీపంలోని రామాలయంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అర్హులైన వటువులకు ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఉపనయనాలు చేయనున్నట్లు తెలిపారు. ఈ నెల 20 లోగా పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాలకు సచివాలయ నగరంలోని గాంధీన భవన్‌లో సంఘటన కార్యదర్శి పోగుల రాంబాబును సంప్రదించాలని కోరారు. అదేవిధంగా 6302454218 నంబర్లో కూడా సంప్రదించవచ్చని తెలిపారు.

రాఘవరాజ్ భట్‌కు జాతీయ తులసి సమ్మాన్ పురస్కారం

తెలుగు యూనివర్సిటీ, ఫిబ్రవరి 3 : జానపద కళలకు ప్రముఖ కథక్ నాట్యగురు రాఘవరాజ్ భట్‌కు ప్రతిష్టాత్మక తులసి సమ్మాన్ పురస్కారం లభించింది. మధ్యప్రదేశ్ ప్రభుత్వం సాంస్కృతికశాఖ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రతి ఏటా వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందించిన వారిని గుర్తించి గౌరవించే జాతీయ పురస్కారం తులసి సమ్మాన్‌కు తెలుగు రాష్ట్రాలనుంచి రాఘవరాజ్ భట్‌ను ఎంపిక చేసి సోమవారం జరిగిన కార్యక్రమంలో మధ్యప్రదేశ్ గవర్నర్ మంగుభాయ్ సి. పటేల్ అందజేసి ఘనంగా సత్కరించారు. తెలుగు జానపద కళాబ్రహ్మ డాక్టర్ గోపాల్‌రాజ్ భట్ వారసుడు రాఘవరాజ్ భట్ భారత్‌ఫోక్ ఆర్ట్స్ అకాడమీ ద్వారా భారతీయ జానపద కళలను పరివ్యాప్తి చేస్తూ విశేష సేవలు అందిస్తున్నారు. మహబూబ్‌నగర్ ప్రభుత్వ సంగీత నృత్య కళాశాలలో ప్రత్యేక అధికారిగా ఆయన కొనసాగుతున్నారు. ఆయన భార్య మంగళ భట్ కూడా ప్రముఖ కథక్ నాట్య గురువుగా అంతర్జాతీయ గుర్తింపును తెచ్చుకున్నారు.

బీసీల రిజర్వేషన్లు 44శాతానికి పెంచాలి

రవీంద్రభారతి, ఫిబ్రవరి 3 : గతంలో బీసీల జనాభా లెక్కలు లేనందువల్ల మురళీధర్‌రావు నివేదిక ప్రకారం 44 శాతం రిజర్వేషన్లు పెంచలేదని, ఇప్పుడు బీసీల కులగణన నివేదిక వచ్చినందున బీసీలకు విద్యా, ఉద్యోగాల్లో 44 శాతానికి పెంచుతూ జీవోను జారీ చేయాలని నేషనల్ పొలిటికల్ జస్టిస్ ఫ్రంట్ చైర్మన్ వీజీఆర్ నారగోని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వీజీఆర్ నారగోని మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం పెంచుతూ అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్రానికి పంపితే ఉపయోగం లేదన్నారు.

మౌలిక వసతుల కల్పనకు కృషి

అధికారులకు సూచనలు చేస్తున్న కార్పొరేటర్ బన్నాల

ఉప్పల్, ఫిబ్రవరి 3 : డివిజన్ అభ్యున్నతికి తనవంతు తోడ్పాటు అందిస్తున్నామని చిలుకానగర్ డివిజన్ కార్పొరేటర్, జీహెచ్ ఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్ అన్నారు. ఉప్పల్‌లోని మైనార్టీ కబ్రస్తాన్ కమిటీ సభ్యులతో సోమవారం కబ్రస్తాన్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా కా ర్పొరేటర్ మాట్లాడుతూ సీసీ రోడ్లు, ఎల్ఇక్ట్రికల్ పోల్స్, లైట్స్, తదితర పనులు పూర్తిచేస్తామన్నారు. వీటి కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశించారు. కార్యక్రమంలో డీఈ వినెల్‌గౌడ్, ఏఈ వినీత్‌రావు, రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీన్ ముదిరాజ్, ఎదుల కొండల్‌రెడ్డి, అబ్బుబాయి, ఇర్షాద్‌ఖాన్, మక్బూల్, మొసిన్, జావిద్, అయాజ్‌ఖాన్, ఇబ్రహీం, నజం, అజీమ్, అల్తాఫ్, షేక్ నూర్, అమీర్ బిన్ అక్రమ్, తదితరులు పాల్గొన్నారు.

నేడు మూసారాంబాగ్‌లో ఎమ్మార్పీఎస్ భారీ ర్యాలీ

శాలివాహననగర్‌లో కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బట్టు దాసురావుమాదిగ, నాయకులు

మలక్‌పేట, ఫిబ్రవరి 3 : ఎస్సీ వర్గీకరణ అమలు కోసం ఈ నెల 7న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో చేపట్టిన 'లక్ష డప్పు లు- వేల గొంతులు' సాంస్కృతిక ప్రదర్శనకు మద్దతుగా మంగళవారం మూసారాంబాగ్‌లో భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బట్టు దాసురావు మాదిగ తెలిపారు. సోమవారం మూ సారాంబాగ్‌లో ఆయన విలేకరుల సమావేశంలో ర్యాలీ వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శాలివాహననగర్ పార్కునుంచి ఉదయం 11 గంటలకు ర్యాలీ ప్రారంభమై మూసారాంబాగ్ బ్రిడ్జి వద్దగల బాబుజగ్జీవన్‌రామ్ విగ్రహం వరకు కొనసాగుతుందన్నారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపయ్య మాదిగ ర్యాలీలో పాల్గొనున్నారని ఆయన తెలిపారు. అన్ని రంగాల్లో ఎదిగిన మాలలు ఎస్సీ వర్గీకరణను అడ్డుకుంటున్నారని ఆయన ఆరోపించారు. మూసారాంబాగ్‌లో నిర్వహించే ర్యాలీలో మాదిగలు పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

సమావేశంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మైలపాక రాంచందర్, సుదర్శన్, యాదగిరి, అజయ్‌కుమార్, రమేశ్, సంపత్, మోజెస్, నాగయ్య, ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

కీసరగుట్ట బ్రహ్మోత్సవాలకు ఉప్పల్ ఎమ్మెల్యేకు ఆహ్వానం

ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డిని ఆహ్వానించిన ఆలయ చైర్మన్ నారాయణశర్మ

కీసర, ఫిబ్రవరి 3:ఈనెల 24వ తేదీ నుంచి మార్చి 1వ తేదీ వరకు జరిగే కీసరగుట్ట మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు రావాలంటూ ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డిని సోమవారం కీసరగుట్ట ఆలయ చైర్మన్ తటాకం నారాయణశర్మ కలిసి ఆహ్వానించారు. ఆలయ చైర్మన్‌ను ఎమ్మెల్యే శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు రామారావు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

శివారు కాలనీల్లో రోడ్ల అభివృద్ధికి చర్యలు

హయత్‌నగర్ పరిధిలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న కార్పొరేటర్ నర్సింహారెడ్డి

మన్సూరాబాద్, ఫిబ్రవరి 3: శివారు కాలనీల్లో రోడ్ల సమస్యను పరిష్కరిస్తున్నామని మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి తెలిపారు. మన్సూరాబాద్ డివిజన్ హయత్‌నగర్ పరిధి దుర్గానగర్, విష్ణునగర్, శివంహిల్స్‌కాలనీ, ప్రగతినగర్, ప్రియదర్శిని కాలనీల్లో రూ. 23 లక్షలతో చేపడుతున్న సీసీ రోడ్డు పనులను సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాలనీల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను కాలనీవాసులు పర్యవేక్షిస్తూ, నాణ్యతా ప్రమాణాలు పాటించేలా చూసుకోవాలన్నారు. నాయకులు, వివిధ కాలనీల సంక్షేమ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

కాలనీల సమగ్రాభివృద్ధే లక్ష్యం : కార్పొరేటర్

శ్రీరమణ కాలనీలో సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ సుజాతానాయక్

వనస్థలిపురం, ఫిబ్రవరి 3 : డివిజన్‌లోని కాలనీలను సమగ్రంగా అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాతానాయక్ అన్నారు. సోమవారం డివిజన్‌లోని శ్రీరమణ కాలనీలో రూ. 20 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. కాలనీల్లో నెలకొన్న సమస్యలను ప్రజలు తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ప్రభు త్వం, జీహెచ్ ఎంసీ నుంచి నిధులను తీసుకువచ్చి అభివృద్ధి పనులు చేపడతామన్నారు. రహదారుల నిర్మాణంలో నాణ్యతా లోపాలు ఉంటే సహించేది లేదన్నారు.

కార్యక్రమంలో వెంకటేశ్వర్‌రెడ్డి, కాంతారెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, రాము, మమత మల్లేశ్‌గౌడ్, మురళీ, గోపిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రెడ్డి కమ్యూనిటీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

నూతనంగా ఎన్నికైన సహారా ఎస్టేట్స్ రెడ్డి కమ్యూనిటీ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు

మన్సూరాబాద్, ఫిబ్రవరి 3: మన్సూరాబాద్ డివిజన్ పరిధి సహారా ఎస్టేట్స్ రెడ్డి కమ్యూనిటీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మల్లు రవీందర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా బండి సోమిరెడ్డి, ప్రధానకార్యదర్శిగా పెరువాల జగత్‌రెడ్డి, గౌరవాధ్యక్షుడిగా సి. బాల్‌రెడ్డి, న్యాయ సలహాదారుడిగా ఏ. శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శిగా గిల్లాల అనంత్‌రెడ్డి, కోశాధికారిగా మారెడ్డి కృష్ణారెడ్డి, కార్యవర్గసభ్యులుగా ముచ్చా శ్రీనివాస్‌రెడ్డి, బద్దం భాస్కర్‌రెడ్డి నియమితులయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మల్లు రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ తమ అసోసియేషన్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందిస్తామన్నారు.

ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

ఘట్‌కేసర్, ఫిబ్రవరి 3: తాగిన మైకంలో కుటుంబసభ్యులతో గొడవ పడిన ఓ వ్యక్తి ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై ప్రభాకర్ రెడ్డి కథనం ప్రకారం..ఘట్‌కేసర్ పట్టణం ద్వారకనగర్‌లో డేరింగ్‌ల శేఖర్(40),మల్లేశ్వరి దంపతులు నివాసం ఉంటున్నారు. కొంత కాలంగా తాగుడుకి బానిసైన శేఖర్ నిత్యం భార్యతో గొడవ పడుతుండటంతో ఆమె పుట్టింటికి వెళ్లింది. దీంతో ఒంటరిగా ఉంటున్న శేఖర్ ఈనెల 1న తండ్రి, అన్నదమ్ములతో గొడవ పడ్డాడు. వారు తీవ్రంగా మందలించడంతో ఇంట్లో నుంచి అదే రోజు రాత్రి వెళ్లిపోయాడు. ఉదయం వరకు రాక పోవటంతో స్థానికంగా వెతికారు. ఈనెల 2న రాత్రి ఘట్‌కేసర్ చిన్న చెరువు సమీపంలోని చెట్టుకు ఉరి వేసుకుని కనిపించాడు. పోలీసులకు సమాచారం ఇవ్వటంతో మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ దవాఖానకు తరలించారు. భార్య మల్లేశ్వరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

మేడ్చల్, ఫిబ్రవరి 3: మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని మునీరాబాద్ గ్రామంలో గుర్తు తెలియని వృద్ధుడి మృతదేహం లభ్యమైందని ఎస్సై అశోక్‌కుమార్ తెలిపారు. గ్రామంలోని జేబీ వెంచర్ సమీపంలో డెయిరీ ఫాం వద్ద మృతదేహం లభ్యమైందన్నారు. మృతుడి ఒంటిపై ఎరుపు రంగు చొక్కా, నీలి రంగు ప్యాంట్ ధరించి ఉన్నాడని తెలిపారు. ముస్లిం సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిగా గుర్తించినట్లు తెలిపారు. ఎవరికైనా ఆచూకీ తెలిస్తే మేడ్చల్ పోలీస్‌స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు.

ఉప్పల్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్‌గా నాగరాజు

ఉప్పల్, ఫిబ్రవరి 3: ఉప్పల్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్‌గా నాగరాజు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ఇక్కడ పనిచేసిన లక్ష్మీమాధవిని బదిలీ చేశారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ ఉప్పల్‌లో ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేస్తామన్నారు. ట్రాఫిక్ నియంత్రణకు వాహనదారులు సహకరించాలన్నారు. ఈ మేరకు పలువురు సిబ్బంది అభినందించారు.

కేంద్ర బడ్జెట్‌లో సామాన్యుల సంక్షేమమేది?

- కేంద్రప్రభుత్వంపై భగ్గుమన్న సీపీఎం
- ప్రధాని నరేంద్ర మోదీ దిష్టిబొమ్మ దహనం

కందుకూరులో నిరసన తెలుపుతున్న సీపీఎం నాయకులు

కందుకూరు, ఫిబ్రవరి 3 : కేంద్ర బడ్జెట్ కార్పొరేట్ ప్రయోజనాలకు ఉపయోగపడేలా ఉందని సీపీఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు దుబ్బాక రామచందర్ మండిపడ్డారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టిన బడ్జెట్‌ను నిరసిస్తూ సోమవారం కందుకూరులో సీపీఎం ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్రమోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సామాన్య ప్రజలకు లబ్ధి చేకూరేలా బడ్జెట్ లేదని తెలిపారు. వ్యవసాయ రంగానికి కేటాయింపులు తక్కువగా ఉన్నాయన్నారు. విద్య, వైద్య, రంగాలకు ఆశించిన నిధులు కేటాయించలేదని చెప్పారు. తెలంగాణకు నిధులు కేటాయించడంలో కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపినట్లు స్పష్టంగా కనిపిస్తుందని వివరించారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి బుట్టి బాల్‌రాజ్, నాయకులు మంజయ్య, శేఖర్, సత్యం, అరుణ,జంగమ్మ, రాజమణి, మహేందర్, అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని ఆర్డీఓకు వినతి

సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో పేదలకు ఇండ్లస్థలాలు కేటాయించాలని కోరుతూ సోమవారం ఆర్డీఓ జగదీశ్వర్‌రెడ్డికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు రామచందర్, బాల్‌రాజ్ మాట్లాడుతూ..788 సర్వే నంబర్‌లో 183 మందికి, 107వ సర్వే నంబరులో 330మందికి పట్టాలు ఇవ్వడంతో పేదలు గుడిసెలు వేసుకుంటే పోలీసుల చేత కూల్చివేయించినట్లు పేర్కొన్నారు. దీంతో లబ్ధిదారులు రోడ్డున పడ్డారని, తక్షణమే వారికి స్థలాలు చూపించాలని డిమాండ్ చేశారు. లబ్ధిదారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సైదాబాద్ : సంతోష్‌నగర్ చౌరస్తాలో నిరసన తెలుపుతున్న సీపీఎం నాయకులు

కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు మొండి చేయి : సీపీఎం

సైదాబాద్ : కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో తెలంగాణకు మొండి చేయి చూపించిందని సీపీఎం హైదరాబాద్ జిల్లా కమిటీ కార్యదర్శివర్గ సభ్యుడు జి. విఠల్ అరోపించారు. సోమవారం సంతోష్‌నగర్ చౌరస్తాలో కేంద్ర బడ్జెట్‌కు వ్యతిరేకంగా నిరసన తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ బడ్జెట్ వికసిత్ భారత్ భారత్ కాదని కేవలం కార్పొరేట్ సంస్థల కోసం ప్రవేశపెట్టిందని విమర్శించారు. రాష్ట్రాలకు సంబంధించిన నిధులన్నీ కేవలం బీజేపీ పాలిత రాష్ట్రాలకు మాత్రమే కేటాయించి, బీజేపీయేతర రాష్ట్రాలకు ఆరకొర బడ్జెట్ కేటాయించి చేతులు దులుపుకున్నారని అన్నారు. కార్యక్రమంలో సీపీఎం హైదరాబాద్ జిల్లా కమిటీ కార్యదర్శివర్గ సభ్యులు పి. నాగేశ్వర్‌రావు, ఎల్. కోటయ్య, మీనా, హైదరాబాద్ సౌత్ జిల్లా కమిటీ సభ్యులు ఎం. బాలూనాయక్, అబ్దుల్ సత్తార్, ఎం. లక్ష్మి, కిషన్, రాంకుమార్ తదితరులు పాల్గొన్నారు.

బోధనా నైపుణ్యాలను మెరుగుపర్చుకోవాలి

పాల్గొన్న కళాశాల కార్యదర్శి త్రిశూల్‌రెడ్డి, ప్రిన్సిపాల్ లోనాథం

మేడ్చల్, ఫిబ్రవరి 3 : ఎఫ్‌డీపీల ద్వారా అధ్యాపకులు బోధనా నైపుణ్యాలు మెరుగుపర్చుకోవాలని జేఎన్‌టీయూహెచ్ సీఎస్ఈ అధ్యాపకుడు డాక్టర్ ఎస్.విశ్వనాథరాజు సూచించారు.గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మైసమ్మగూడలోని నర్సింహా రెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో ఏఐసీటీఈ, అటల్ సమర్పణలో 'డీప్ లర్నింగ్‌ఫర్ సోషల్ ఇంపాక్ట్ అటామిక్ అబ్జెక్ట్ డిటెక్షన్ ఇన్ రియల్ వరల్డ్ అప్లికేషన్స్' అనే అంశంపై సోమవారం నుంచి ఆరు రోజుల ఆన్‌లైన్ ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ కార్యక్రమాన్ని కళాశాల వేదికగా ప్రారంభించారు. ముఖ్య అతిథిగా విశ్వనాథరాజు హాజరై మాట్లాడుతూ అవకాశం వచ్చిన ప్రతిసారి ఎఫ్‌డీపీల్లో పాల్గొనాలన్నారు. శిక్షణకు 300 మంది అధ్యాపకులు ఎంపికయ్యారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ జక్కుల నర్సింహారెడ్డి, కార్యదర్శి త్రిశూల్‌రెడ్డి, డైరెక్టర్ మోహన్, ప్రిన్సిపాల్ లోకనాథం, పాల్గొన్నారు.

డిజిటలైజేషన్‌పై అంతర్జాతీయ సదస్సు

పోచారం, ఫిబ్రవరి 3: మారుతున్న విద్యావిధానం,ప్రపంచీకరణ నేపథ్యంలో విద్యార్థుల భవిషత్ దృష్ట్యా డిజిటలైజేషన్‌కు మరింత ప్రాధాన్యం పెరగనున్నదని నల్ల మల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల డైరెక్టర్ దివ్య నల్ల అన్నారు. ఆడ్‌ఎడ్ కార్యక్రమాన్ని ఆమె కళాశాలలో సోమవారం ప్రారంభించారు. పలు విశ్వవిద్యాలయాల ప్రొఫెసర్లు, అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం

కాప్రా, ఫిబ్రవరి 3:మీర్‌పేట్ హెచ్‌బికాలనీ డివిజన్ శ్రీ వేంకటేశ్వరనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్(1256 /82)కు 2025-2026 సంవత్సరాలకు (రెండేళ్లకు) గాను నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా మామిడాల శ్రీపతి, ప్రధాన కార్యదర్శిగా పి.వీరభద్రరావు, కోశాధికారిగా కే.బాల్‌రెడ్డిలను ఎన్నికయ్యారు. ప్రధాన సలహాదారులుగా డి.వసంతరావు, అబ్దుల్ బాసిత్, ఉపాధ్యక్షులుగా ఎస్.నర్సయ్య, టి.భరత్‌సింగ్, జి.హనుమాన్‌దాస్, సంయుక్త కార్యదర్శులుగా జి.రఘురాములు, బి.కిష్టయ్య, ఎస్.మల్లేశ్, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా ఎన్.విజయ్‌కుమార్, కృష్ణ, బాబురావు, కే.వెంకన్న, పీఆర్‌